# కథ పేరేమిటి?

అవి కన్నులు కావు, మంచి ముత్యపు గవ్వలు వాటని చెక్కరనిక్కకుండా తీర్చిదిద్దిన కనుబొమ్మలు ఉగు — ఆ ముక్కు — నిజానికి ఆ దానికి ముక్కు ఎంత అందాన్ని ఇస్తుందో నే చూసాం. అదే ముసిముసిగా టేపిచ్చి నిల్చున్న ఆవిడను చూస్తుంటే, ఆ ఫోజును చూస్తుంటే ఏ చిత్రకారుడో తుది మెరుగులు దిద్దటానికి వదలివెళ్ళిన చిత్రంలా ఉంది.

ఆ కళ్ళ రెపరెపలు!

నా లిప్తపాటుతో ఆవిడ కను రెప రెపలను అందుకోలేక పోయా!

అదేపనిగా — ఆవిడ అందాన్ని పరిశీలించసాగాను —

ప్రకృతిలోని అందాన్ని ఎంతో లాటి ఆస్వాదనలో అనుభూతి చెందాలిగాని వర్ణించలేం —

మూయని నా రెప్పను డి ఎప్పుడు మయిందో — బహుశా ఆవిడ అందం ప్రాంతాన్ని పట్టిస్తున్నప్పుడు కావచ్చు మొగపులా మాయమైంది

క్రిందనుండి పిలుపు "ఏమండీ కాఫీ"

ఆ పిలుపే క్రమముంగా కే గామూ పైదాకా వచ్చింది మా మాపెళ్ళి వార్షికోత్సవం జరుపుతుందిగా!

మా ఆవిడను చూడగానే గుర్తొచ్చింది అసలు నేనెందుకు పైకి వెళ్ళింది

"ఇకా సామానంతా చిందర వందరగా ఉన్నాయి. మొత్తానికి ఇల్లు బావుంది లలితా! రవి ఎంత శ్రమ పడ్డాడో ఈ ఇల్లు చూడటానికి!" అంటూ తోన కృతజ్ఞత తెల్పుకున్నాను ఎదురుగా టికి ఆవిడ తారసిల్లకుండానుకు —

నాకు సరేగాని లలితకు నచ్చిందో లేదో మళ్ళీ అనుమానం రాకుండా

"ఏమిటంలలితా నీకు నచ్చిందా, నీకు నచ్చకపోతే మరొకటి చూద్దాం" లలితకు ఎలాగు నచ్చుతు దన్న ధైర్యం మీద హామీ ఇచ్చాను.

"అదేంటండీ మీది మరీ బావుంది నాకెక్కడైతేనే మీ ఆఫీసుకు దగ్గరవుతే చాలు" అంటూ కాఫీ అందించింది.

అసలు ఆ కిటికి అమ్మాయి ఎవరో కమి ోగి నంగతి తెల్సుకోవాలని

"ఏం లలితా ఇటి ప్రక్క వాళ్ళు ఎందుకి టి వాళ్ళు స్నేహమయ్యారా" అని ఆతృతతో అడిగాను

"ఇ క్కడకండీ (మనంవచ్చి రెండు రోజులేగా అయింది) ఆవసరమేగా మనుష్యులను కలిపేది" అంటూ కూరగాయలు తరగసాగింది మూద్దాంలెఅనే ధోరణిలో —

కొంత నిట్టూర్చాను.

అది సరెగాని టేబుల్స్, చైర్స్ సర్ది వస్తాను అంటూ పైకి వచ్చాను

నా కళ్ళు అ కిటికి వైపే వెదుకుతున్నాయి.

అవిడను చూడాలని ఎందుకో ఇంత ... నాకే అర్థం కాలేదు,

కిటి వైపు చూచాను ఎవ్వరూ లేరు కాసేపైన తర్వాత వస్తుందన్న ఆశతో అలాగే నిలు న్నాను. ఇంతకు ముందు చూసిన ఆ సుందర స్వరూపం కళ్ళకు కట్టినట్లుగా నా మనస్సులో మెదలుతుంది.

ఆవిడను కథల్లో మాదిరిగా వర్ణించాలంటే పత్రిక మొత్తం వర్ణనకే సరిపోతుంది. —అలాగే ఆశతో నిల్చున్నాడు

ఆవిడ వచ్చేసింది!

నాలో ఆతృత ఎక్కువ కాసాగింది ఆ నల్లని కురులు జాబిలి లాంటి ముఖం మీద దోబూచు లాడుతున్నాయి!

—మా అవిడ వస్తుందన్న భయంతో ప్రక్కకు చూశాను! రాలేదు.

—అలాగే ఆమెఅందాన్ని తీక్షణంగా వీక్షిస్తున్నాను! నావేపు చూస్తుందన్న ఆశతో

సరే చూస్తుంది

ఏం చేస్తాను? అది తర్వాత విషయము మనుకొని చూస్తున్నాను అలాగే

ఆవిడ కన్నులు ఎటో చూస్తు, దేని కోసమో వెదకుతున్నాయి.

ఇటు తిరిగి సిగలో మల్లెలమాలను పెట్టుకుంటుంది.

"నేను ఇక్కడ ఉన్నాను" అని చెప్పడానికి నామనస్సు ఉబలాట పడుతుంది. ఆవిడ ఇటు చూస్తు కన్నులను రెపరెప లాడిస్తు నవ్వుతోంది.

అప్పటి సంతోషము ఎలా చెప్పాలో అర్థంకావటం లేదు.

ఆవిడ చూపులు తెలుగు సినిమాలో హీరోయిన్ను ఒకేసారి హీరోని చూడగానే కన్నులతో "నువ్వెవరవు?" అంటూ కన్నులు ప్రశ్నించేలా ఉన్నాయి.

నేను సమాధానం చెబుదామనే లోగా ఆవిడ అటు కేసి వెళ్ళిపోయింది —నాలో నిరుత్సాహాన్ని మిగిల్చింది!

'మనం చేసే ప్రతి పనిలో కొంత తొందరపాటు అవసరమనుకున్నాను' సరసపు వేదాంతములో

సామాన్లన్నీ చిందర వందరగా పడియున్నవి ఒకమూల టేబుల్ పై ఉన్న రాధా మాధవుల క్యాలండరు నాకంటపడింది దాన్ని తీసి, దుమ్ము దులిపి రాధ బొమ్మకేసి చూస్తున్నాను రాధను చిత్రకారుడు ఎంత ఊహించి చిత్రించాడో! అంతకు రెట్టింపు సృష్టి కర్త తన తెలివితో ఈ రాధను సృష్టించి తన గొప్పతనాన్ని. నా లాంటి వాళ్ళు తనను పొగడాలని తనుకున్న ప్లానేమో అనిపించింది.

ఎవరో మీద చేయి వేసినట్లనిపించింది చూచాను మా ఆవిడ.

"ఏమండీ అప్పటినుండి చూస్తున్నాను" అనే సరికి గుండెల్లో రాయి పడ్డట్లయింది భయంతో ముచ్చెమటలు పోయసాగాయి

గుండె దడదడ కొట్టుకుంటుంది.

ఏంచేసేది చెప్మా!!

ఏం అర్థంకాక.

"అబ్బే ఏంలేదు" మాత్రం అనగలిగాను

ఏంలేదు ఏంటండీ అప్పటినుండి అదేపనిగా క్యాలండరు చూస్తున్నారు

హమ్మయ్య బ్రతికించావురా దేవుడా అనుకున్నాను!

గుండె తేలిక పడ్డట్లయింది.

ఓ... ఇదా అవును అవును-లలితా ఈ రాధామాధవుల క్యాలండరు.ఎంత బావుందో.

అదేంటండి ఈ క్యాలండరు ఇప్పుడు చూస్తున్నారా ఇది తెచ్చి 6 నెల్లయింది గా

పాపం అమాయకురాలు అసలు సంగతి ఆవిడకేం తెల్సు—

దీన్ని తెచ్చి ఆర్నెలయినా దీని విలువ ఇప్పుడు తెలుస్తోంది అసలు విషయము తనకు తెలియనట్లుగా.

ఏమిటండీ అని టక్కుమని అడిగింది

ఏం చెప్పాలో నా కర్థం కావటం లేదు.

చూడు లలితా, ఈ రాధ ఫిగర్ ఎంత బావుందో ఎంతమంచి ఆర్టు- నా టి రాధ సెలక్షను బావుందో లేదో అని

చాలా బావుందండి

నిజంగా ఇలాంటి అందమే మనుష్యులకు ఉంటుందంటావా లలితా చెప్పకుండా ఉంటుందని చెప్తుండగాని

మీది మరి బావుంది, చిత్రకారుడు ఈ అందాన్ని ఊహించి వేశాడు. కాబట్టి ఇంత అందంగా ఉంది. మనం కోరుకున్న విధంగా మన బిడ్డల అందం ఉంటుందా ఏమిటా అని సిగ్గుతో లలిత తలవంచుకుంది.

లలితకు ఇప్పుడు నెలలు ఇంకా 2, 3 నెలల్లో నేనుతండ్రిని కాబోతున్నాను నా చేష్టలకు నాకే సిగ్గు వచ్చింది. అన్నట్టూ ఏమండీ రేపు హాస్పిటలుకు వెళ్దామాండి! అంది భుజంపై పడ్డ బూజును దులుపుతూ నాజూగ్గా!

తప్పకుండా వెళాంగాని నీ వ్వు తోడావా స్నానానికి

నాకు మెల్లెక్కి రావడమె ఆయసంగా ఉంది. దయచేసి మీరు తోడుకుంటారా.

ఓ యస్ పద! అని ఇద్దరం క్రింది కొచ్చేసి బాత్‌రూమ్‌లో కెళ్ళి అదే పనిగా పాడటం మొగలెట్టాను

పాటలు పాడడం నాకు సహజంగా అలవాటు. ఈ రోజు పాటల తీరే వేరు

'అందిమంటె నీనెతే' లాంటి పాటలుపాడుతూ మధ్యమధ్య రానిచోట ఈలవేస్తున్నాను చేస్తున్నాను

ఇదంతా ఆవిడ నన్నుచూచినట్టు చూచి నవ్వడం నాలో చెప్పలేని అనుభూతులు రేకెత్తడం ఒక్కసారిగా జరిగాయి.

కాని!!!

ఆవిడ నవ్విన నవ్వును అర్థంచేసుకోలేక పోయాన్ను!

నా అందాన్ని చూసా! లేక... పెండ్లయినా ఇదేం బుద్ధనా?? లేక... నేను ఆవిడకు నచ్చనా...???

ఈ ప్రశ్నలు నామదిలో రింగురింగు మన్నాయి

(తరువాయి 19వ పుటలో)


## జ్యోతిష విజ్ఞాన పత్రిక

మూడు మాసములకు ఒక పత్రిక వెలువడును ఇందు జ్యోతిష విషయములు ముఖ్యమైనవి. సుప్రసిద్ధ జ్యోతిష పండితులచే విపులముగా అందరకు తెలియునట్లు జాతక విమర్శలతోను సాముద్రిక, ధర్మ విషయక వ్యాసములతోను ప్రకటింపబడును. సాధారణ సాలు చందా రు 3-00

సంపాదకుడు .

శ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రి

గుండువారివీధి రాజమండ్రి అని వ్రాసినచో బడయగలరు.

# కథ పేరేమిటి?

(6వ పుట నుండి)

సమాధానం?

-ఒక సారిగా పాట ఆగింది.

స్నానం ముగించుకుని

టిఫిన్ పూర్తిచేసి

నీట్‌గా డ్రెస్ వేసుకుంటున్నాను.

ఏమండీ ఇంకా ఎన్నిరోజులు పెట్టారు

నాల్గురోజులు పెట్టాను. రెండు రోజులు ఎలాగు అయిపోయింది. ఇవ్వాళ శనివారం రేపు ఆదివారం. సోమవారం వరకు సెలవు" హాయిగా పైన నించుని కిటికీ ఆవిడను తీరిగ్గా చూడొచ్చు అనుకుంటూ

లలితా అలా బజారుకు వెళ్లొస్తాను అంటూ బయట కెళ్ళాను.

వచ్చి రెండురోజు లైంది, రవితో కలవలేదు వాడెమైన అనుకుంటాడేమోనని వాడి దగ్గిర కెళ్ళాను

హాలో రవి

అరే ఎప్పుడొచ్చావురా సీటు చూపెట్టు అన్నాడు.

రెండురోజు లయిందిరా- మొదట నీకు థ్యాంక్స్ చెప్పాలిరా బాబు

ఎందుకు ఇల్లు చూపి పెట్టినందుకా అని వెంటనే అనేసాడు, కొంపదీసి వీడు కిటికి ఆవిడను చూసి ఉంటాడా అనుకొని

ఆ ఇల్లుచూసింది నే కాదురా. నా ఫ్రెండ్ శంభుప్రసాద్

అయితే పరవాలేదులే అనుకున్నాను!

అవుతే నా థ్యాంక్స్‌ను సగంసగం పంచుకోవాలి

ఇద్దరం కాసేపు నవ్వాము.

సరేగాని ఇల్లు ఎలాగుందిరా, మీ ఆవిడకు నచ్చిందా.

నా నచ్చింగా అని అనక మా ఆవిడకు నచ్చిందా అంటా వేమిటి వెన్నాసి

అసలు విషయం చెప్పాలని ఉబలాటంగా ఉంది

బ్రహ్మాండంగా ఉందిరా అసలు విషయం చెప్తే రోజు అక్కడే తిష్టవేస్తాడు. అంతధియం నాకెందుకంటె వాడింకా పెండ్లి కాలేదు.

"బ్రహ్మాండంగా ఉండటున్నావు. ఇల్లంత బావుందా లేక చుట్టుప్రక్కల ఏసిగాడు.

ఇదీ వరస నేను ఇల్లుబావుంగంటె వాడు చుట్టు ప్రక్కలవిషయం తీస్తాడు

ఛా ఛా అదేంలేదు!...

అయితే నేనోసారి వస్తాను

సరే వెళదాం పదఅని ఇద్దరం ఇంటికేసి వచ్చాం

ఇంట్లోకొచ్చి వాడికి ఇల్లంతా చూపిస్తు లలితా, రవి వచ్చాడు కాఫీ పట్రా అం ఇదిరా ఇల్లు.

వాడుపైకి మెట్లు చూచి

అవుతే పైభాగం సిది కాదా

అం అం అదికూడామాదే

పైకి వెళదాంపద అని మెట్లెక్కసాగాడు ఇప్పుడు ఆవిడవీడికి కనిపిస్తె ఎలా అనుకుంటూ వెళ్ళాను ప్లానువేసుకుంటూ!

బావుందిరా అంటూ అంతా కలయి చూశాడు.

మాట్లాడుతూ కిటికీ దగ్గరకుచేరి బయటకు చూస్తూ!

కిటికిలోనుండి గాలి బాగా వస్తుందట్రా అసలు కిటికి వున్నది దేనికి అనుకున్నాను

మామూలుగా వస్తుంది అనిముక్తసరిగా జవాబిచ్చాను, వాడు ఎటు చూస్తున్నాడో అని వాడిని చూస్తూ.

అంతలో ఎదురు కిటికి ఆవిడ వచ్చి కిటికి దగ్గర సైడ పోజుతో కూర్చుంది ఆవిడ రావటమె ఆలస్యం వాడికళ్ళు ఆత్రుతతో చూసి

ఎవరీ సుందరి? అన్నట్టుగా నావైపు చూశాడు

అబ్బే నాకేం తెలియ దనట్లుగా మూతి తిప్పాను!

ఎవరని చెప్పకపోతే వ్యవహారం ముదురుతుంది

ఎవరో ఆ ఇంటి వాళ్ళ ఫ్రెండ్ అయివుండవచ్చు అనిమాత్రం తాజాగా అనేశాడు.

కాఫీ రడీ అని క్రిందనుండి కేకచ్చా వెధవ పరిస్థితి ఇప్పుడు నేను క్రిందికి వెళితే ఇక్కడ వీడు ఒంటరిగా

క్రిందకు వెళ్ళి కాఫీ తీసునురాకపోతే మర్యాదకు భంగం...

విధి బలీయం అనుకుంటూ క్రిందకు వెళ్ళి కాఫీ తీసుకొచ్చాను.

(2 వ పుటలో)

జాతి జాగృతికి
జీవన సాఫల్యానికి
ఉజ్జీవన
(మానవాభ్యుదయ పరమైన)
మాస పత్రిక
చదవండి, చదివించండి
సంవత్సరచందా : రు 10 లు
విడిపత్రిక ఒక రూపాయి
వివరములకు :
ఉజ్జీవన, 79, మెహిదీపట్నం
హైదరాబాదు-28

## కథ పేరేమిటి?

(18వ పుటనుండి)

అనుకున్నంత పని అయింది.

నేను రాగానే ఆవిడ పళ్ళు రెపరెప లాడిస్తూ నవ్వుతూ వయ్యారంగా వెళ్ళి పోతుంది.

ఇకనాలో కోపం విజృంభించింది. ఇంతకు ముందు నాతో అలాగే నవ్వుతూ, కళ్ళు నాడిస్తూ వెళ్ళింది. అప్పుడు పీడితో

ఛ్ఛా,ఛ్ఛా సరియైన స్త్రీకి ఉండవలసిన లక్షణాలు కావు అని ఆవిడ నాకు మొత్తం తెలిసినట్టు అనుకున్నాను.

వాడిలో ఎంత ఆనందం కలిగిందో క్షణంలో గుర్తుపట్టాను

ఎందుకంటె ఇంతకుముందు నాతో ఎంత ఆనందం కలిగిందో దాన్నిబట్టి బేరీజు కట్ట గలిగాను! వాడి ఆనందానికి హద్దులు లేవు!

బ్రదర్ యూ ఆర్ ఎ గుడ్ లక్ ఫెలో అంటూ భుజాలు పట్టుకొని త్రిప్పసాగాడు!

ఒరేయ్ కాఫీరా

అదిసరేగాని ఎవర్రా సుందరి?! ఆవిడ పేరు?? అబ్బ ఆకళ్ళు చూశావు!! ఎందుకో నవ్వుతూ వెళ్ళిపోయింది.

ప్రశ్న ప్రశ్న కు నాలో కోపం రెట్టింపసాగింది!—కాని ఏం చేయడం

నాకేం అవసరంరా ఇలాంటి వ్యవహారాల్లో చాలా జాగ్రత్తగా ఉండటం మంచిది. వాళ్ళ పెద్దలు చూస్తె ఇంకేమైనా ఉందా" అని భోదించాను.

కాఫీ త్రాగుతూ.

సరెగాని నీ సంగతేమిటి యం.ఎస్. సి. కంప్లీటు చేశావా అని ప్రసంగము మార్చాను,

మొన్ననె Exam ఇచ్చాను. ఇక ఉద్యోగం చూచుకోవాలి.

అలా సాయంత్రం దాకా మాట్లాడి వాడిని పంపేశా.

హమ్మయ్య ఇలా అమ్మాయిని అదేపనిగ చూసేవాళ్ళకు పెళ్లి చెయ్యాలి అనుకున్నాను— అబ్బ నాగుమూర్తం పెళ్ళయినాక నేనెంత తగ్గాను...

నవ్వుకుంటూ లోనికెళ్ళాను—

ఉదయం పది గంటలకు

లలితా రెడియా! డాక్టరు గారు హాస్పిటలుకు వచ్చె వేళయింది...

ఇదిగో వచ్చేశానండి అంటూ ప్రత్యక్షమయింది

ఇద్దరు కలసి హాస్పిటలుకు వెళ్ళాం స్త్రీల అవుట్ పేషంట్ వార్డుదగ్గరకు వెళ్లి లోపలికి వెళ్ళింది లలిత

నేను గోడకు వీపు ఆన్చి నిల్చుని పేషంట్స్ అందరని చూస్తున్నాను.

ఒకమూల బెంచిమీద కూర్చున్న 10 ఏండ్ల అమ్మాయిపైన నా దృష్టి పడింది. చాలా తీక్షణంగా చూస్తున్నాను. ఆకళ్ళ రెపరెపలు తనకు తానె నవ్వుకోడం నాలో ఒక విధమైనచలనము కల్గించాయి.

అవును ఎదురు కిటికి ఆవిడ చేష్టలు ఈ అమ్మాయి చేష్టలు ఒకటి అసలు ఈ అమ్మాయికి వ్యాధి ఏమిటో కనుక్కుందామని వాళ్ళ తల్లిదగ్గరకెళ్ళి అడిగాను.

కళ్ళు ఉన్నాయికాని చూపులేదు, పెరుతూనంటె వస్తుందని కొంతమంది అన్నారు కాని లాభంలేక పోయింది ఇక చూపు రావడం అంటూ బాధపడ సాగింది.

ఆవిడను ఓదార్చి పంపించాను.

అయితె ఆవిడ...?

కాదు! ఎందుకు కావాలి?

అంత అంది కత్తె ఎన్నడు అంధురాలు కాదు, అని నా నమ్మకం.

కాసేపటికి లలిత వచ్చింది

ఇద్దరం కల్సి ఇంటికొచ్చేశాం.

నా మనస్సంతా ఆవిడచుట్టుతిరుగుతోంది.

తొందరగా పైకివెళ్ళి ఒక వైపు ఆవిడ అంధురాలేమో అన్న ధైర్యం పైన కిటికి దగ్గర నిల్చున్నాను. ఒక వైపు అసలు సంగతి తెల్సుకోవాలనే జుగుప్సాతో చూస్తున్నాను కాసేపటికి ఆవిడ వచ్చింది.

ఆవిడ చేసే ప్రతిచేష్టలను ప్రతిభాగాన్ని పరికించి పరిశీలించాను.

ఆకన్నుల రెపరెపలు!

ఆ నవ్వు !!

కరెక్ట్ అంతే అంధురాలు!!!

6-5-72

కథపేరు..................

నిర్ణయించిన వారి పేరు........

చిరునామా..................

అందమైన అచ్చుపనులకు ఆర్డర్లు ఇచ్చినయెడల సకాలములో ప్రింట్ చేసి ఇవ్వబడును

ఉదయా ప్రింటర్స్

ఫోన్: 43173

సుల్తాన్ బజార్, హైద్రాబాద్ధు